ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త


వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital


Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

24-10-2025,శుక్రవారం


# ట్రావెల్స్ బస్సులో మంటలు.. పదుల సంఖ్యలో ప్రయాణికులు మృతి?



.బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు జిల్లా ఎస్పీ అనుమానం వ్యక్తం చేశారు.

.ఈ ఘటనలో ఇప్పటి వరకు19 ప్రయాణికులు చనిపోయినట్లు తెలుస్తోంది.

.ఒకే కుటుంబానికి చెందిన నలుగురు సజీవదహనం

.మరో 23 మంది క్షేమంగా బయటపడ్డారని ఆమె వెల్లడించారు.

**కర్నూలు,అక్టోబర్24:** కర్నూలు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది.కల్లూరు మండలం చిన్నటేకూరు సమీపంలో ప్రయాణికులతో వెళ్తున్న ప్రైవేట్ వోల్వో బస్సు ఒక్కసారిగా మంటల్లో చిక్కుకుంది. కావేరి ట్రావెల్స్‌కు చెందిన ఆ బస్సు బెంగళూరు నుండి హైదరాబాద్ వైపు బయలుదేరి వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.ముందు బస్సు ముందు భాగంలో మంటలు చెలరేగాయి.ఆ తర్వాత క్రమంగా బస్సు మొత్తానికి మంటలు వ్యాపించాయి. కొద్దిసేపట్లోనే బస్సు మొత్తం పూర్తిగా దగ్ధమైంది.ఈ ఘటనలో పదుల సంఖ్యలో ప్రయాణికులు చనిపోయినట్లు తెలుస్తోంది.పలువురికి గాయాలు కాగా వారందరిని కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం.అయితే బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు జిల్లా ఎస్పీ అనుమానం వ్యక్తం చేశారు.వివరాల్లోకి వెళితే.హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ బస్సులో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో నెల్లూరు జిల్లా వింజమూరు మండలం గోళ్లవారిపాలెంకు చెందిన గోళ్ల రమేష్, ఆయన భార్య, ఇద్దరు పిల్లలు సహా సజీవ దహనమయ్యారు.ఉపాధి నిమిత్తం బెంగళూరులో స్థిరపడిన రమేష్ కుటుంబం, హైదరాబాద్ వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘోర ప్రమాదం బలి తీసుకుంది.కుటుంబం మొత్తం మృత్యువాత పడటంతో వారి స్వగ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.ప్రమాద స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ సిరి, ఘటనకు గల కారణాలను మీడియాకు వివరించారు.ప్రమాదం జరిగిన వెంటనే బస్సు డ్రైవర్ బస్సు కిందకు ఒక బైక్ దూసుకురావడంతో,డోర్ తెరుచుకోవడానికి ఉపయోగపడే కేబుల్ తెగిపోయిందని తెలిపారు.ఈ ఘటన తర్వాత బస్సులో మంటలు వ్యాపించాయని, సుమారు 20 మంది ప్రయాణికుల ఆచూకీ గల్లంతైందని,వారి కోసం గాలిస్తున్నామని చెప్పారు.ఇప్పటివరకు 11 మృతదేహాలను వెలికితీశామని,మరో 20 మంది క్షేమంగా బయటపడ్డారని ఆమె వెల్లడించారు.ప్రమాదం జరిగిన వెంటనే బస్సు డ్రైవర్ ఘటనా స్థలం నుంచి పరారైనట్లు తెలిపారు.








## కర్నూలు బస్సు ప్రమాదం పై ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి

**హైదరాబాద్,అక్టోబర్24:**కర్నూలుజిల్లా లో కల్లూరు మండలం చిన్న టేకూరు గ్రామ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన భయానక రోడ్డు ప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది.ఈ దుర్ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి తెలుగు రాష్ట్రాల సీఎంల వరకు పలువురు ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ ఘోర ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.`కర్నూలులో జరిగిన బస్సు అగ్నిప్రమాదంలో ప్రాణనష్టం జరగడం చాలా దురదృష్టకరం.మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను'అని రాష్ట్రపతి ముర్ము సోషల్ మీడియా వేదిక `ఎక్స్'లో పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతి కూడా మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఈఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.మెరుగైన వైద్య సహాయం అందించాలి ఏపీ అధికారులతో మాట్లాడి అవసరమైన సహాయక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధికారులను ఆదేశించారు.తక్షణమే హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు.గద్వాల కలెక్టర్, >>2

## బస్సు ప్రమాదంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి





# ఏపీ కి గ్లోబల్ పార్ట్నర్ అన్న లోకేష్



**విజయవాడ,అక్టోబర్24:**ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి ప్రపంచవ్యాప్తంగా ప్రముఖఆర్థిక శక్తిగామార్చే లక్ష్యం తమ ప్రభుత్వదేనని రాష్ట్ర ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారాలోకేశ్ స్పష్టంచేశారు.ఆధునికసాంకేతిక ఆవిష్కరణలు,సమగ్ర అభివృద్ధి ద్వారా రాష్ట్ర ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు కల్పించడమే ప్రభుత్వ ప్రధానదృష్టి అనిఆయన తెలిపారు.లోకేశ్ ఆస్ట్రేలియాలో మెల్బోర్న్‌లో,ప్రతినిధులతో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ,రాష్ట్రం ఆర్థిక,పారిశ్రామిక రంగాల్లో పొందిన పురోగతిని వివరించారు.పెట్టుబడులు,కీలకరంగాలు మరియు పాలసీలు లోకేశ్ వివరించినట్లుగా,గత16 నెలల్లో రాష్ట్రం 117 బిలియన్‌డాలర్ల పెట్టుబడులను ఆకర్షించింది. ఈపెట్టుబడులు ఏరోస్పేస్,డిఫెన్స్,అగ్రిటెక్,ఫుడ్ ప్రాసెసింగ్, సెమీకండక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్,ఫార్మా,టూరిజం వంటి కీలక రంగాలలో రాష్ట్రం తీసుకొచ్చిన4.0 మరియు 24 థీమెటిక్ పాలసీలు పారిశ్రామిక ప్రగతికి బలమైన మద్దతు అని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఏఐ,డ్రోన్లు,ఎలక్ట్రానిక్స్ వంటి సాంకేతిక రంగాలపై ప్రత్యేక దృష్టి సారించబడుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలోని 6 పోర్టుల ద్వారా ప్రతి ఏటా 193 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకు రవాణా అవుతోంది. వచ్చే ఏడాదికి మరో 4 గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు ప్రారంభం అవ్వడంతో,పోర్టుల సామర్థ్యం 350 మిలియన్ మెట్రిక్ టన్నుల వరకు పెరుగుతుందని చెప్పారు.విశాఖ అభివృద్ధి విజన్ విశాఖపట్నం ఐటీ, ఇన్నోవేషన్ హబ్‌గా అభివృద్ధి చెందుతోందని లోకేశ్ తెలిపారు.గూగుల్ సంస్థ 15బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఏఐ హబ్ నిర్మిస్తోంది.అదేవిధంగా,ఆర్సెలర్ మిట్టల్ 1.35 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడితో దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది.లోకేశ్ అభిప్రాయ ప్రకారం,2047 నాటికి విశాఖను ట్రిలియన్ డాలర్లఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దడం లక్ష్యం.అమరావతిలో టెక్నాలజీ విప్లవంరాజధాని అమరావతిలో జనవరి నుంచి 156క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్ సేవలు ప్రారంభం అవుతాయని లోకేశ్ తెలిపారు.ఇది భారత టెక్నాలజీ రంగంలో గేమ్‌చేంజర్ అవుతుందని ఆయన చెప్పినట్టు ఉంది.ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 180 బిలియన్ డాలర్లలో ఉందని, 2047 నాటికి దీన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకువెళ్లే లక్ష్యం ఉందని వివరించారు.నవంబర్ 14,15 తేదీల్లో విశాఖలో నిర్వహించబోయే 2025 లో ఆస్ట్రేలియన్ పారిశ్రామికవేత్తలు పాల్గొని ఏపీలోని పెట్టుబడి అవకాశాలను ప్రత్యక్షంగా పరిశీలించవచ్చని లోకేశ్ ఆహ్వానించారు.

## గుడ్ న్యూస్ - పట్టణాల్లో కూడా ఇందిరమ్మ ఇళ్లు!




**హైదరాబాద్,అక్టోబర్24:**తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు పల్లెల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం సాగింది.ఇప్పుడు ప్రభుత్వం పట్టణాల్లోనూ ఇదే పథకాన్ని అమలుచేయడానికి (2025) ముందుకొచ్చింది.ఇందుకోసం తెలంగాణ ప్రభుత్వం కొత్త జీవో(69) జారీ చేసింది.పట్టణాల్లో కూడా ఇందిరమ్మ ఇళ్లు(2025) ఇకపై పట్టణాల్లో నివసించే పేదకుటుంబాలు కూడా తమసొంత ఇళ్లునిర్మించుకునే అవకాశం పొందబోతున్నారు.పల్లెల్లో ఈ పథకం పెద్ద విజయం సాధించడంతో,ఇప్పుడు పట్టణాలపై దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించింది.రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ–ఇరుకు ప్రాంతాల్లో ఉన్న పేదలకు కూడా ఇళ్లు నిర్మించుకునే అవకాశం ఇస్తున్నాం"అని తెలిపారు.ఇంటి విస్తీర్ణం నిర్మాణ వివరాలు పట్టణాల్లో ఇందిరమ్మ ఇళ్లు 30 చదరపు మీటర్ల విస్తీర్ణంలోనిర్మించుకోవచ్చు.అంటే సుమారు 400 చదరపు అడుగుల ఇల్లు (బి+1 తరహాలో) కట్టుకోవచ్చు.గ్రౌండ్ ఫ్లోర్‌లో 200 చదరపు అడుగులు,ఫస్ట్ ఫ్లోర్‌లో మరో 200 చదరపు అడుగులు ఉండేలా డిజైన్ చేయవచ్చు. ఇది పెద్ద కుటుంబాలకు సౌకర్యంగా ఉంటుంది. నిర్మాణ నిబంధనలు ప్రభుత్వం కొన్ని కండీషన్లు కూడా పెట్టింది.కనీసం 96 చదరపు అడుగుల గదిమరో 70 చదరపు అడుగుల గది వంటగది కనీసం 35.5 చదరపు అడుగులుఉండాలి.అలాగే ,బాత్‌రూమ్,టాయిలెట్ తప్పని సరిగా ఉండాలి. ఇల్లు స్లాబ్‌తోనే నిర్మించాలి.ఇంటి ప్లాన్ సిద్ధం చేసినతర్వాత,సమీప హౌసింగ్ డీఈఈ అధికారి అనుమతి తీసుకోవాలి.అనుమతి వచ్చిన >>2

## ఒక రోజులోనే బంగారం ధర 9,000 వరకు పడిపోయింది.



**న్యూఢిల్లీ,అక్టోబర్24:**దీపావళి వారంలో రికార్డు స్థాయిలను తాకిన తర్వాత,అక్టోబర్ 24న భారతదేశంలో బంగారం మరియు వెండి ధరలు కొంత తగ్గాయి.అంతర్జాతీయ మార్కెట్లలో లాభాల బుకింగ్ (24/10/2025) మరియు డాలర్ బలపడటం వల్ల ధరల్లో స్వల్ప సవరణ కనిపించింది.బంగారం మరియు వెండి ధరలు ఈరోజు ఉదయం నాటికి,24 క్యారెట్ బంగారం గ్రాముకు 12,507,22 క్యారెట్ బంగారం గ్రాముకు 11,464,18 క్యారెట్ బంగారం గ్రాముకు 9,380 గా ఉంది.వెండి కిలో ధర 1.59 లక్షలుగా నమోదైంది.నిన్నతో పోల్చితే బంగారం ధర గ్రాముకు1 తగ్గింది.దీపావళి ర్యాలీ తర్వాత ఇది మార్కెట్ సాధారణ సవరణగా పరిగణించబడుతోంది.ఢిల్లీలో డిసెంబర్ 2025 గోల్డ్ ఫ్యూచర్స్ ధర 1.24 లక్షలు (10గ్రాములకు)వద్దట్రేడవుతుండగా,వెండి ఫ్యూచర్స్ ధర 1.49 లక్షలు (కిలోకు) వద్ద ఉంది.ఇటీవల వచ్చిన భారీ పెరుగుదల తర్వాత ట్రేడర్లు కొంత లాభాలను తీసుకుంటున్నారు.ఇది సాధారణ మార్కెట్ సర్దుబాటు అని నిపుణులు భావిస్తున్నారు.గ్లోబల్‌మార్కెట్ అప్‌డేట్ అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ధర >>2

# పాక్ కు నీళ్లు బంద్ చేయనున్న ఆఫ్ఘనిస్థాన్



**అఫ్గానిస్థాన్,అక్టోబర్24:**ఇప్పటికే భారత్‌తో జల వివాదాలతో సతమతమవుతున్న పొరుగు దేశం పాకిస్థాన్‌కు తాలిబన్ల పాలనలోని ఆఫ్ఘనిస్థాన్ గట్టి షాక్ ఇచ్చింది.పాకిస్థాన్‌కు ప్రవహించే కీలకమైన కునార్ నదిపై భారీ డ్యామ్‌ను నిర్మించి,నీటి ప్రవాహాన్ని నియంత్రించాలని నిర్ణయించింది. ఈ మేరకు డ్యామ్ నిర్మాణ పనులను వీలైనంత వేగంగా ప్రారంభించాలని తాలిబన్ సుప్రీం లీడర్ మోల్వీ హిబతుల్లా అఖుంద్జాదా జల,ఇంధన మంత్రిత్వ శాఖను ఆదేశించారు.ఇరు దేశాల మధ్య ఇటీవల జరిగిన భీకర సరిహద్దు ఘర్షణల అనంతరం అఫ్గానిస్థాన్ ఈ సంచలన నిర్ణయం తీసుకోవడం గమనార్హం.దేశీయ కంపెనీలతోనే ప్రాజెక్టుఆఫ్ఘన్ జల,ఇంధన మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని ధ్రువీకరించింది.విదేశీ సంస్థల కోసం ఎదురుచూడకుండా,దేశీయ కంపెనీలతోనే ఒప్పందాలు కుదుర్చుకోవాలని సుప్రీం లీడర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని సమాచార శాఖ ఉప మంత్రి ముహాజెర్ ఫరాహీ `ఎక్స్' వేదికగా తెలిపారు.లండన్‌కు చెందిన ఆఫ్ఘన్ జర్నలిస్ట్ సామి యూసఫ్‌జాయ్ మాట్లాడుతూ,భారత్ తర్వాత,ఇప్పుడు పాకిస్థాన్‌కు నీటి సరఫరాను పరిమితం చేసే వంతు >>2

# 13 నెలల శ్రమతోనే ఏపీకి గూగుల్

**విజయవాడ,అక్టోబర్24:**ఆంధ్రప్రదేశ్‌కు గూగుల్ డేటా సెంటర్ రావడం వెనుక 13 నెలల నిరంతర కృషి దాగి ఉందని రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌వెల్లడించారు.ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ (ఏఐబీసీ),సీఐఐ సంయుక్తంగా నిర్వహించిన పార్ట్నర్‌షిప్ సమ్మిట్ రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా పెట్టుబడిదారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ,ఏపీని పెట్టుబడులకు గమ్యస్థానంగా ఎందుకు ఎంచుకోవాలో వివరించారు.పెట్టుబడులకు మూడు ప్రధాన కారణాలుఏపీలో పెట్టుబడులు పెట్టడానికి మూడు ముఖ్య కారణాలు ఉన్నాయని లోకేశ్ వివరించారు:దార్శనిక నాయకత్వం:ముఖ్యమంత్రి చంద్రబాబు రూపంలో అనుభవజ్ఞుడైన, దార్శనిక నాయకత్వం మరియు కేంద్ర ప్రభుత్వ సహకారం మెండుగా ఉన్నాయి. స్టార్టప్ స్టేట్ మనస్తత్వం: ఆంధ్రప్రదేశ్ ఒక స్టార్టప్ స్టేట్ మాదిరిగా దృఢ సంకల్పంతో పనిచేస్తుంది. ప్రాజెక్టు మాతో చేతులు కలిపితే అది `మన ప్రాజెక్ట్'. వాట్సాప్ గ్రూపుల




ద్వారా పనుల పురోగతిని సమీక్షిస్తూ,నిర్దేశించిన సమయం కంటే ముందే పూర్తిచేయడమే మా లక్ష్యం.జాతీయ దృక్పథం:మాది జాతీయ దృక్పథం ఉన్న ప్రాంతీయ పార్టీ. దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తూనే,రాష్ట్రానికి మేలు చేకూర్చేలా జాతీయ విధానాలను ప్రభావితం చేస్తాం.గూగుల్, >>2

## ఇంటర్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరిలోనే ప్రారంభం

**హైదరాబాద్,అక్టోబర్24:** తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా మార్చిలో జరుపుకునే ఇంటర్ వార్షిక పరీక్షలను ఈ ఏడాది ముందుగా నిర్వహించాలని నిర్ణయించింది.ముఖ్యంగా సెకండియర్ విద్యార్థులు ఎంసెట్,ఐఐటీ వంటి పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు తగిన సమయం కల్పించడం ఈ నిర్ణయానికి ముఖ్య ఉద్దేశ్యం.ఇంటర్ బోర్డు ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించింది.వేళా షెడ్యూల్ ప్రకారం:ప్రథమ సంవత్సరం: ఫిబ్రవరి 25 నుండి ద్వితీయ సంవత్సరం: ఫిబ్రవరి 26 నుండి గత ఏడాదిలో పరీక్షలు మార్చి 5న ప్రారంభమయ్యాయని గుర్తించాలి.పరీక్షల ముగింపు మరియు ఫలితాల లభ్యత పరీక్షలను ముందుగా పూర్తి చేయడం వల్ల ఫలితాలు కూడా త్వరగా విడుదలవుతాయి.ఇది తదుపరి విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ ప్రక్రియను సులభతరం చేయడంలో ఉపకరించనుంది.అధ్యాపకులు,విద్యార్థులు అందువల్ల ప్రణాళికాబద్ధంగాసిద్ధం అవ్వవచ్చు.ప్రాక్టికల్స్ మరియు ఫీజుల వివరాలు ప్రాక్టికల్ పరీక్షలు:థియరీ పరీక్షలకు ముందుగా,జనవరి చివరి వారంలో ప్రారంభం,ఫిబ్రవరి మొదటి వారంలోమూడు దశల్లో రాష్ట్రవ్యాప్తంగా పూర్తి చేయాలి.ఫీజులు:ప్రతి విద్యార్థి కోసం ప్రాక్టికల్ ఫీజు:రూ.30ప్రైవేట్ కళాశాలల్లో ప్రథమసంవత్సర రికగ్నిషన్ ఫీజు:రూ.220 గ్రీన్ ఫండ్ కోసం:రూ.15ఈ ఫీజు విధానం ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఉత్తర్వుల ద్వారా అధికారికంగా ప్రకటించబడింది.

## టెట్ నోటిఫికేషన్ రేపు విడుదల




**అమరావతి,అక్టోబర్24:**ఆంధ్రప్రదేశ్‌లో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ నోటిఫికేషన్ త్వరలో విడుదల కానుంది.రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది.సుప్రీం కోర్టు తాజాతీర్పు నేపథ్యంలో,ప్రస్తుతం సర్వీసులో ఉన్న టీచర్లకు కూడా ఈసారి టెట్ పరీక్ష రాసే అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకుంది.తాజా నోటిఫికేషన్ ప్రకారం,ప్రభుత్వ ఉపాధ్యాయులు మరియు నిరుద్యోగ అభ్యర్థులు ఇద్దరూ టెట్‌కు హాజనియమితులైన టీచర్లు,రు కావచ్చు.2011కుముందు టెట్ లేకుండా నియమితులైన టీచర్లు,ఉద్యోగం లో కొనసాగాలంటే వచ్చే రెండేళ్లలో టెట్‌లో అర్హత >>2

## కర్నూలు బస్సు ప్రమాదం పై ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి

>> ఎస్పీ ఘటనాస్థలికి వెళ్లాలని సీఎం ఆదేశించారు.మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ కూడా ఈ దుర్ఘటనపై స్పందిస్తూ,ఈ వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి.క్షతగాత్రులకు ప్రభుత్వం మెరుగైన వైద్య సహాయం అందించాలి" అని కోరారు.ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో సుమారు 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే అప్రమత్తమైన 12 మంది ప్రయాణికులు బస్సు ఎమర్జెన్సీ డోర్ అద్దాలు పగలగొట్టి ప్రాణాలతో బయటపడ్డారు.ఈ ఘటనలో బస్సు పూర్తిగా కాలి బూడిదైంది చూస్తుండగానే మంటలు బస్సును పూర్తిగా చుట్టుముట్టడంతో మిగిలిన వారు బయటకు రాలేకపోయారు. ఈ ఘటనలో బస్సు పూర్తిగా కాలి బూడిదైంది.విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఘటనా స్థలానికి హుటాహుటిన బయలుదేరారు.ఇంతమంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.క్షతగాత్రులను వెంటనే కర్నూలు ఆసుపత్రికి తరలించి, వారికి అత్యుత్తమ వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని రవాణా,సహాయక బృందాలకు మంత్రి సూచనలు జారీ చేశారు.

## బస్సు ప్రమాదంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి

>> ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా మరోసారి విషాదంలో మునిగిపోయింది.శుక్రవారం తెల్లవారుజామున కల్లూరు మండలం ఉల్లిందకొండ సమీపంలో జరిగిన భయానక రోడ్డు ప్రమాదం దేశవ్యాప్తంగా కలకలం రేపింది.హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ఒక ప్రైవేట్ వోల్వో బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.క్షణాల్లోనే ఆ మంటలు బస్సు మొత్తం వ్యాపించడంతో 20 మంది ప్రయాణికులు సజీవదహనమయ్యారు.సుమారు 19 మంది ప్రయాణికులు బస్సు అత్యవసర ద్వారం పగలగొట్టుకుని బయటపడటంతో స్వల్ప గాయాలతో ప్రాణాలతో బయటపడ్డారు.ప్రధాని మోదీ విచారం ఈ దుర్ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.కర్నూలు జిల్లాలో జరిగిన ప్రమాదంలో ప్రాణనష్టం జరగడం అత్యంత బాధాకరం.ఈ కష్ట సమయంలో బాధితుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను"అని ప్రధాని కార్యాలయం (పీఎంఓ) ఎక్స్ వేదికగా పేర్కొంది.ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్ఆర్ఎఫ్) నుంచి మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున,గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

### ఒక రోజులోనే బంగారం ధర 9,000 వరకు పడిపోయింది.

>> ఔన్సుకు సుమారు 4,100,వెండి ధర 48-49 వద్ద ఉంది.డాలర్ బలపడటంతో పాటు అమెరికా ద్రవ్యోల్బణ డేటా ముందస్తు అంచనాలు కూడా ప్రభావం చూపుతున్నాయి.ఒక సీనియర్ కమోడిటీస్ అనలిస్టు మాట్లాడుతూ,ఇలాంటి భారీ పెరుగుదల తర్వాత స్వల్ప తగ్గుదల మార్కెట్‌కి ఆరోగ్యకరమైనది. దీర్ఘకాలికంగా బంగారం బలమైన ట్రెండ్‌లోనే ఉంటుంది," అన్నారు.రాబోయే వారాల్లో గమనించాల్సిన అంశాలు అమెరికా (ద్రవ్యోల్బణ) డేటా మరియు ఫెడ్ వ్యాఖ్యలుదేశీయ పండుగల సీజన్ డిమాండ్ సోలార్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో వెండి వినియోగం పెరుగుదల దీపావళి తర్వాత బంగారం ధర కొంత వెనక్కి తగ్గినా,దీర్ఘకాలిక పెట్టుబడిగా ఇది ఇప్పటికీ సురక్షిత ఎంపికగా ఉంది.బంగారం కొనుగోలు చేయదలచిన వారు రోజువారీ మార్కెట్ అప్‌డేట్స్‌ను గమనించి, ధరలు తగ్గినప్పుడు కొనుగోలు చేస్తే మంచి లాభాలు పొందవచ్చు.

## గుడ్ న్యూస్ - పట్టణాల్లో కూడా ఇందిరమ్మ ఇళ్లు!

>> వచ్చిన తర్వాతే నిర్మాణం ప్రారంభించాలి.మనీ పంపిణీ విధానం ఇందిరమ్మ పథకం కింద రూ.5 లక్షలు అందిస్తారు.ఈ మొత్తం దశలవారీగా విడుదల అవుతుంది:ఇంటి రూఫ్ లెవల్ వరకు నిర్మిస్తే-1 లక్షగ్రౌండ్ ఫ్లోర్ పూర్తయితే - 1 లక్ష ఫస్ట్ ఫ్లోర్ కాలమ్స్,స్లాబ్ పూర్తయితే-2 లక్షలు మొత్తం ఇల్లు పూర్తయిన తర్వాత -1 లక్ష ఇలా మొత్తం రూ.5 లక్షలు దశలవారీగా అందిస్తారు.అర్హతలు2025) సొంత స్థలం ఉన్నవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చు.ప్రభుత్వం స్థలం ఇవ్వదు; మనీ మాత్రమే ఇస్తుంది.ప్రస్తుతానికి షెడ్‌ల్లో లేదా అద్దె ఇళ్లలో నివసిస్తున్న పేదలు ఈ పథకానికి అర్హులు.స్థలం లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.ప్రభుత్వం తర్వాత దశలో వారికి కూడా ఇళ్లు అందించే ప్రణాళిక సిద్ధం చేస్తోంది.పల్లెల్లో ఇప్పటికే వేలాది ఇళ్లు పూర్తవగా,ఇప్పుడు పట్టణాల్లోనూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కొత్త ఊపుతో ప్రారంభమవుతోంది.సొంత స్థలం ఉన్న పేద కుటుంబాలు వెంటనే అధికారులను సంప్రదించి,తమ ఇంటి నిర్మాణానికి అవసరమైన అనుమతులు పొందవచ్చు.

## పాక్ కు నీళ్లు బంద్ చేయనున్న ఆఫ్ఘనిస్థాన్

>> ఆఫ్ఘనిస్థాన్‌కు వచ్చినట్లుంది" అని వ్యాఖ్యానించారు.పాకిస్థాన్‌పై తీవ్ర ప్రభావం ఆఫ్ఘనిస్థాన్‌లోని హిందూకుష్ పర్వతాల్లో పుట్టే 480 కిలోమీటర్ల పొడవైన కునార్ నది, పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోకి ప్రవేశించి కాబూల్ నదిలో కలుస్తుంది. కునార్ నదిపై డ్యామ్ నిర్మిస్తే, దాని ప్రభావం కాబూల్ నదిపై, ఆ తర్వాత సింధు నదిపై పడుతుంది. దీంతో పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వాతో పాటు పంజాబ్ ప్రావిన్స్‌లో కూడా సాగునీరు, తాగునీటి అవసరాలకు తీవ్ర సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉంది. ఆఫ్ఘన్ ఏకపక్ష నిర్ణయాలు ప్రాంతీయంగా తీవ్ర నీటి సంక్షోభానికి దారితీయవచ్చని పాకిస్థాన్ ఆందోళన వ్యక్తం చేస్తోంది.భారత్‌తో జలవనరుల సహకారం ఒకవైపు పాకిస్థాన్‌కు నీటిని నియంత్రించాలని తాలిబన్లు నిర్ణయిస్తుండగా,మరోవైపు వారం రోజుల క్రితమే ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి మౌల్వీ ఆమిర్ ఖాన్ ముత్తాఖీ భారత్‌లో పర్యటించి,విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య జలవిద్యుత్ ప్రాజెక్టులు,డ్యామ్‌ల నిర్మాణంపై సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు.భారత్ సహాయంతో నిర్మించిన సల్మా డ్యామ్ (ఆఫ్ఘన్ఇండియా ఫ్రెండ్‌షిప్ డ్యామ్),త్వరలో చేపట్టబోయే షహతూత్ డ్యామ్ ప్రాజెక్టులే ఇందుకు నిదర్శనం.

## 13 నెలల శ్రమతోనే ఏపీకి గూగుల్

>> ఆర్సెలర్ మిట్టల్ ప్రాజెక్టుల సాధన గూగుల్ ప్రాజెక్టును సాధించడానికి తాము పడిన శ్రమను లోకేశ్ గుర్తుచేశారు."గూగుల్ డేటా హబ్ వెనుక 13 నెలల నిరంతర శ్రమ ఉంది. నేను స్వయంగా వారిని ప్రాజెక్టు స్థలానికి తీసుకెళ్లాను. వారు కోరిన విధానపరమైన మార్పుల కోసం ప్రధాని మోదీ,కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్విని వైష్ణవ్‌లతో మాట్లాడి మార్పులు చేయించాం"అని తెలిపారు.కేవలం ఒక జూమ్ కాల్ ద్వారా దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ అయిన ఆర్సెలర్ మిట్టల్ ప్రాజెక్టును ఏపీకి తీసుకొచ్చామని, నవంబర్‌లో దీనికి శంకుస్థాపన చేయనున్నామని చెప్పారు.ఆర్థిక వ్యవస్థ లక్ష్యాలు,ప్రణాళికలు గత 16 నెలల్లో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయని,ఇది కేవలం ఆరంభం మాత్రమేనని లోకేశ్ స్పష్టం చేశారు.ప్రస్తుతం 180 బిలియన్ డాలర్లుగా ఉన్నరాష్ట్ర ఆర్థికవ్యవస్థను 2.4ట్రిలియన్‌డాలర్లకుతీసుకెళ్లడమేమాలక్ష్యం.ఆటోమోటివ్,ఫార్మా, ఎలక్ట్రానిక్స్ సహా 15 రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాం" అని తెలిపారు.రాష్ట్రంలో నవంబర్ 14,15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు హాజరై, రాష్ట్రంలోని అవకాశాలను పరిశీలించాలని పెట్టుబడిదారులను ఆయన ఆహ్వానించారు.

## టెట్ నోటిఫికేషన్ రేపు విడుదల

>> సాధించాల్సి ఉంటుంది.ఐదేళ్లలో పదవీ విరమణ పొందబోయే వారికి ఈ నిబంధన నుంచి మినహాయింపు ఉన్నప్పటికీ,వారు పదోన్నతి పొందాలంటే టెట్ ఉత్తీర్ణత అవసరం.సుప్రీంకోర్టు సెప్టెంబర్ 1న వెలువరించిన తీర్పు ప్రకారం,2011కు ముందు ఎంపికైన అన్ని టీచర్లు టెట్‌లో ఉత్తీర్ణులు కావాలి.ఈ నేపథ్యంలో పాఠశాల విద్యాశాఖ నవంబర్‌లో జరగనున్న టెట్‌లో వారికి అవకాశం కల్పించాలని నిర్ణయించింది.ఇదే అంశంపై అధికారులు సమీక్షలు జరిపి తుది నిర్ణయం తీసుకున్నారు.నవంబర్ టెట్‌లో 45 శాతం అర్హత మార్కులు తప్పనిసరిబీఈడీ పూర్తి చేసిన అభ్యర్థులు టెట్ రాయాలంటే కనీసం 45 శాతం మార్కులు సాధించి ఉండాలి. గత కొన్నేళ్లుగా ఈ నిబంధన సడలింపుతో 40 శాతం మార్కులు ఉన్నవారికీ అవకాశం ఇచ్చారు. అయితే ఈ ఏడాది నవంబర్ టెట్ నుండి 45 శాతం అర్హత మార్కులు తప్పనిసరి అవుతాయని శాఖ ప్రకటించింది.2011కు ముందు ఎస్జీటీల అర్హతలు మరియు 2011 తర్వాత మార్పులు వచ్చిన ప్రమాణాల మధ్య తేడాలు కొనసాగుతున్నాయి.ప్రస్తుతం సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు కనీస విద్యార్హతల ప్రమాణాలపై మాత్రం ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

# అగ్నికి కాలి బూడిదైన కేఫ్!

**హైదరాబాద్, అక్టోబర్24:** హైదరాబాద్‌లోని జుబ్లీహిల్స్ రోడ్డు నెం.45లో ఉన్న ప్రముఖ హార్ట్ కప్ కేఫ్ అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది.2025 అక్టోబర్ 24 శుక్రవారం ఉదయం జరిగిన ఈ భారీ అగ్ని ప్రమాదంలో కేఫ్ పూర్తిగా కాలి బూడిదైంది.అయితే,ఈ కేఫ్ కొంతకాలంగా మూసివేయబడి ఉండటంతో,ప్రమాదం సమయంలో లోపల ఎవరూ లేరు.దీంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.కేఫ్‌లో భారీ నష్టం సందర్శకులతో కళకళలాడే ఈ ప్రదేశం అగ్ని ప్రమాదం కారణంగా భారీ నష్టాన్ని చవిచూసింది. అగ్నిమాపక సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం,కేఫ్‌లోని ఫర్నిచర్, అలంకరణ వస్తువులు,కుర్చీలు,టేబుళ్లు సహా ఇతర సామగ్రి మొత్తం పూర్తిగా ధ్వంసమైంది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలు చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించకుండా వారు తక్షణ చర్యలు తీసుకున్నారు. దీంతో సమీపంలోని ఇతర భవనాలకు ప్రమాదం విస్తరించకుండా నివారించబడింది.ప్రమాద కారణాలపై విచారణ అగ్ని ప్రమాదానికి గల కారణాలు ఏమై ఉండవచ్చు, మంటలు ఎలా ప్రారంభమయ్యాయి అనే అంశాలపై ప్రస్తుతం విచారణ జరుగుతోంది. జుబ్లీహిల్స్ ఏరియాలో ఈ ప్రముఖ కేఫ్ కాలిపోవడం పట్ల ఆ ప్రాంత ప్రజలు విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు అగ్నిమాపక శాఖ విచారణ తర్వాత తెలుస్తాయని అధికారులు తెలిపారు.

# రాబోయే గంటల్లో పలు జిల్లాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు



**హైదరాబాద్, అక్టోబర్24:** వాతావరణ నిపుణుల ప్రకారం,రాబోయే రెండు గంటల్లో తెలంగాణ రాష్ట్రంలోనిపలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.ముఖ్యంగానల్గొండ,సూర్యాపేట,ఖమ్మం,యాదాద్రిభువనగిరి,జనగామ ,హన్మకొండ,వరంగల్,మహబూబాబాద్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు వర్షాలకు సిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ ప్రాంతాల్లో ఈదురుగాలులు, మెరుపులు,పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. మరోదశలో వర్షాలు ఇతర జిల్లాల్లో కూడాప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితుల కారణంగా,మొదటి దశ వర్షాల తర్వాత సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి,వికారాబాద్,మహబూబ్‌నగర్,నారాయణపేట్,రంగారెడ్డి,రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాలు కూడా వర్షాల బారిన పడనున్నాయని అంచనా.ఈ జిల్లాల్లో రాత్రి వరకు వర్షాలు కొనసాగవచ్చని వాతావరణ శాఖతెలిపింది.హైదరాబాద్‌లో సాయంత్రం నుండి వర్షాలు రాజధాని హైదరాబాద్ నగరంలో సాయంత్రం నుంచి రాత్రి వరకు వర్షాలుపడే అవకాశం ఉందని హెచ్చరించారు.నగరంలోని తక్కువ ఎత్తున్న ప్రాంతాల్లో నీరు నిలిచే అవకాశం ఉండడంతో పౌరులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ట్రాఫిక్ అంతరాయం,విద్యుత్ సరఫరాలో తాత్కాలిక ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని సూచించారు.వర్షాలకు సిద్ధంగా ఉండాలని సూచనలువాతావరణ శాఖ పౌరులను అప్రమత్తంగా ఉండాలని,పిడుగులు పడే సమయంలో చెట్ల కింద లేదా ఓపెన్ ఏరియాల్లో నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అలాగేరైతులుతమపంటలనురక్షించుకునేచర్యలుతీసుకోవాలని,విద్యార్థులు,ఉద్యోగులు బయటకు వెళ్లేటప్పుడు వర్షపరికరాలు తీసుకెళ్లాలని సూచించారు.

# ఎట్టకేలకు రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పిన కొండా సురేఖ !



**హైదరాబాద్, అక్టోబర్24:** తెలంగాణ మంత్రి కొండా సురేఖ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షమాపణలు చెప్పారు. తన కూతురు కొండా సుస్మిత చేసిన ఆరోపణలు,తన శాఖ మాజీ ఓఎస్డీ సుమంత్ వ్యవహారంపై ఆమె స్పందించారు.గురువారం జరిగిన క్యాబినెట్ భేటీ తర్వాత ఆమె మీడియాతో మాట్లాడుతూ,తమ మధ్య జరిగిన గొడవలు మిస్ అండర్‌స్టాండింగ్‌తోనే జరిగాయన్నారు.కూతురు వ్యాఖ్యలపై క్షమాపణ కుటుంబం అన్నాక గొడవలు జరుగుతూనే ఉంటాయి, సర్దుకుని ముందుకు వెళ్లాలి" అని మంత్రి సురేఖ వ్యాఖ్యానించారు.తన ఇంటికి పోలీసులు రావడంతోనే తన కూతురు ఆవేశంతో మాట్లాడిందని,తన కూతురు తరపున సీఎం రేవంత్ రెడ్డికి తాను క్షమాపణలు చెబుతున్నానని ఆమె అన్నారు.సీఎం రేవంత్ రెడ్డికి,తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని, కాంగ్రెస్ ఒక పెద్ద కుటుంబం అని,ఇవి టీ కప్పులో తుఫాన్లు మాదిరిగా వచ్చే గొడవలు మాత్రమేనని చెప్పారు.దీంతో కొద్ది రోజులుగా జరుగుతున్న వివాదానికి తెర పడినట్లు అయింది.సుస్మిత ఆరోపణలుఅయితే,ఈ వివాదానికి ముందు మంత్రి కూతురు కొండా సుస్మిత సంచలన ఆరోపణలు చేశారు.తమ తల్లి (కొండా సురేఖ) ఒక బీసీ మహిళా మంత్రి కావడంతో ఆమెను రాజకీయంగా అణగదొక్కేందుకు పార్టీలోని రెడ్డి వర్గం నాయకులు కుట్ర పన్నుతున్నారని ఆమె ఆరోపించారు.సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వేం నరేందర్ రెడ్డి ఈ కుట్ర వెనుక ఉన్నారని ఆమె పేర్లతో సహా ప్రస్తావించారు.సీఎం సోదరులు భూములు అక్రమించుకోవాలని చూస్తున్నారని, అందుకు సీఎం రేవంత్ రెడ్డి సహకరిస్తున్నారని కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు.

# అయ్యో ఎంతపని చేశావు తల్లి ..పదవ తరగతి విద్యార్థిని ఆత్మహత్య




**హైదరాబాద్, అక్టోబర్24:** గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది.హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గురుకుల పాఠశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. దీపావళి పండుగ సెలవులకు ఇంటికి వెళ్లి,ఈరోజు ఉదయం తిరిగి పాఠశాలకు వచ్చిన శ్రీ వర్షిత ఆత్మహత్యకు పాల్పడింది.ఈ రోజు ఉదయం శ్రీ వర్షిత ఉపాధ్యాయురాలి సెల్ నుండి తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి,హాస్టల్‌లో ఉండలేకపోతున్నాను అని చెప్పినట్లు సమాచారం. దీంతో తల్లిదండ్రులు తీసుకెళ్లేందుకు పాఠశాలకు వస్తున్నామని బదులిచ్చారు.గురుకుల పాఠశాలలో విషాదఛాయలు వారు స్కూల్ కు వచ్చే లోపే విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది.అయితే విద్యార్థిని ఆత్మహత్యకు గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు.ఈ ఘటనతో రాంపూర్ గ్రామంలో గురుకుల పాఠశాలలో విషాదఛాయలు అలుముకున్నాయి.విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడంతో తోటి విద్యార్థినిలు బోరున విలపించారు.ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. కాగా సంఘటన స్థలాన్ని ఎల్కతుర్తి సీఐ పులి రమేష్,ఎస్ఐలు దివ్య,ప్రవీణ్ కుమార్ చేరుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బ్యారక్ నంబర్ 12లో మెహుల్ చోక్సీ విచారణకు భారత్ సన్నాహాలు!



**విజయవాడ, అక్టోబర్23:** పరారీలో ఉన్న ఆర్థిక మోసగాడు,రూ.13,850 కోట్ల పంజాబ్ నేషనల్ బ్యాంక్ స్కామ్ నిందితుడు 66 ఏళ్ల మెహుల్ చోక్సీపై పెద్ద అప్‌డేట్ వచ్చింది. త్వరలో బెల్జియం నుంచి భారత్‌కు ఆయన్ను తీసుకురాగానే ఎక్కడ విచారిస్తారనే దానిపై క్లారిటీ వచ్చింది.ముంబయిలోని ఆర్థర్ రోడ్ జైలులో ఆయన్ను ఉంచుతారని తెలిసింది.ఆ జైలులోని వసతులు, సౌకర్యాలకు సంబంధించిన ఫొటోలను ఇప్పటికే బెల్జియంలోని యాంట్‌వెర్ప్ నగర కోర్టుకు భారత్ సమర్పించినట్లు సమాచారం. పూర్తి భద్రత నడుమ,మానవ హక్కులకు భంగం కలగని రీతిలో చోక్సీని విచారిస్తామని కోర్టుకు భారత సర్కారు తెలిపింది.బెల్జియం కోర్టుకు భారత ప్రభుత్వం అందించిన సమాచారం ప్రకారం మెహుల్ చోక్సీని ముంబయి ఆర్థర్ రోడ్ జైలులోని బ్యారక్ నంబర్ 12లో ఉంచుతారు.ఈ జైలులోని ఏ జనరల్ బ్యారక్‌లోనూ ఆయన్ను ఉంచరు.బ్యారక్ నంబర్ 12లో మంచి వెంటిలేషన్ ఉంటుంది.సుప్రీంకోర్టులో అప్పీల్ కు అవకాశం మెహుల్ చోక్సీని భారత్‌కు అప్పగించే ప్రతిపాదనకు బెల్జియంలోని యాంట్‌వెర్ప్ నగర కోర్టు గత శుక్రవారమే(అక్టోబరు 17న) ఆమోదముద్ర వేసింది. భారత్‌పై మెహుల్ చోక్సీ చేసిన కిడ్నాప్ అభియోగాలను సైతం కోర్టు తోసిపుచ్చింది. యాంట్‌వెర్ప్ నగర కోర్టు ఆదేశాలపై బెల్జియం సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు చోక్సీకి ఈనెల 31 వరకు అవకాశం ఉంది. అప్పటిలోగా ఏం జరుగుతుంది?చోక్సీ ఏం చేస్తాడు?అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.ఇంటర్ పోల్‌కు భారత్ హామీ భారత్ నుంచి పరారై విదేశాల్లో ఉంటున్న ఆర్థిక మోసగాడు మెహుల్ చోక్సీని తమకు అప్పగించాలంటూ 2018లో ఇంటర్ పోల్‌కు సీబీఐ రెడ్ కార్నర్ నోటీసును జారీ చేసింది.ఆ సమయంలో ఇంటర్ పోల్‌లో చోక్సీ ఓ పిటిషన్ దాఖలు చేశాడు. భారత జైళ్లు అధ్వానంగా ఉంటాయని, అక్కడ మానవ హక్కుల అమలు సరిగ్గా జరగదని అందులో ఆరోపించాడు. ఒకవేళ మెహుల్ చోక్సీని తమకు అప్పగిస్తే, జైలులో ఏకాంతంగా ఉండేలా ప్రత్యేక ఏర్పాట్ల నడుమ అతడిని ఉంచుతామని ఇంటర్ పోల్‌కు భారత్ హామీ ఇచ్చింది.చోక్సీ హక్కులకు భంగం కలగకుండా దర్యాప్తు చేస్తామని భరోసా ఇచ్చింది.భారత్ నుంచి ఆంటిగ్వాకు చోక్సీ పరార్ మెహుల్ చోక్సీ 2018 జనవరి 2న భారత్ నుంచి పారిపోయాడు. తొలుత అతడు ఆంటిగ్వా అండ్ బార్బుడా దేశంలో ఆశ్రయం పొందాడు.అక్కడ ఉండగా2021 మే నెలలో హనీట్రాపింగ్ ద్వారా భారత ఏజెంట్లు తనను కిడ్నాప్ చేసి బలవంతంగా డొమినికా దేశానికి తరలించారని మెహుల్ చోక్సీ ఆరోపించారు.వాస్తవానికి ఆయనే ఆంటిగ్వా నుంచి డొమినికాకు పారిపోయినట్లు సమాచారం.అక్రమంగా తమ దేశంలోకి ప్రవేశించారనే అభియోగాలతో డొమినికా పోలీసులు 2021 మే23నచోక్సీని అరెస్టు చేశారు.51 రోజుల పాటు డొమినికా దేశ జైలులో ఆయన ఉన్నాడు.

# కాబుల్ నదిపై డ్యామ్‌ల నిర్మాణం



ప్రస్తుతం పాకిస్థాన్,ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తల పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా పాకిస్థాన్‌లోకి ప్రవేశించి కునార్/కాబుల్ నది నీటి ప్రవాహాన్ని అడ్డుకునేందుకు ఆఫ్ఘనిస్థాన్ ప్లాన్ వేసినట్లు తెలుస్తోంది.కునార్ నదిపై వీలైనంత త్వరగా డ్యామ్‌ల నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నారు.సుప్రీం నేత మోలావి హిబాతుల్లా అకుండజాద ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.జలశాఖ మంత్రి ముల్లా అబ్దుల్ లతిఫ్ మన్సూర్ ఎక్స్‌లో రియాక్ట్ అయ్యారు.స్వంత జాలలను నియంత్రించుకునే హక్కు ఆఫ్ఘన్లకు ఉందన్నారు. స్వదేశీ కంపెనీలే ఆ నది సమీపంలో నిర్మాణాలు చేపడుతాయన్నారు.పాక్,ఆఫ్ఘన్ మధ్య ఉన్న దురాండ్ సరిహద్దుల్లో ప్రతి రోజు హింస చోటుచేసుంటకున్నది.ఆ బోర్డర్ సుమారు 2600 కిలోమీటర్ల దూరం ఉంటుంది.తెహ్రీక్ ఏ తాలిబన్ పాకిస్థాన్ ఉగ్ర సంస్థకు ఆఫ్ఘన్ మద్దతు ఇస్తున్నట్లు పాకిస్థాన్ ఆరోపించింది.అయితే ఘర్షణల నేపథ్యంలో తాలిబన్ కీలక నిర్ణయం తీసుకున్నది.పెహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఎలాగైతే సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేశారు.ఆ తరహాలోనే ఆఫ్ఘనిస్థాన్ ముందుకు వెళ్లాలని డిసైడ్ అయ్యింది.పాకిస్థాన్‌లోని ఖైబర్ ఫక్తున్కా ప్రావిన్సులో ఉన్న చిత్రాల్ జిల్లాలోని హిందూ కుష్ పర్వత శ్రేణుల నుంచి కునార్ నది ప్రవహిస్తుంది. ఆ నది తొలుత దక్షిణ దిక్కుకు ప్రయాణిస్తుంది. కునార్,నాన్‌ఘర్ ప్రావిన్సు మీదుగా ప్రవహిస్తూ కాబూల్‌నదిలోకలుస్తుంది. ఆ రెండు నదులకు తోడుగా పీచ్ నది కలుస్తుంది.ఇక ఆ మూడు నదులు కలిసి పాకిస్థాన్‌లో తూర్పు దిశగా ప్రవహిస్తాయి.పంజాబ్ ప్రావిన్సులోని అట్టాక్‌సిటీలో సిందూ నదిలో అది కలుస్తుంది. ఖైబర్ ఫక్తున్కా ప్రాంతంలో కాబుల్‌నది కీలకమైంది. వ్యవసాయం,తాగునీరు, విద్యుత్తు శక్తి జనరేషన్‌కు ఆ నీటినే వాడుతుంటారు. అయితే పాక్‌లోకి ప్రవేశించే ప్రాంతంలో ఆ నదిపై డ్యామ్‌లు నిర్మించాలని తాలిబన్ సర్కారు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## అందరితో హ్యాపీ గా గడిపి..ఇంతలో మృత్యువాత పడ్డ అనూష



**హైదరాబాద్, అక్టోబర్23:** కర్నూల్ బస్సు ప్రమాదంలో యువతి ప్రాణాలు కోల్పోయి కుటుంబం విషాదంలో బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేసే అనూష దీపావళి పండగ కోసం తన స్వగ్రామం సొంతూరుకు వెళ్లి కుటుంబంతో సంతోషంగా గడిపింది.కానీ తిరిగి బెంగళూరుకు వెళ్తుండగా,కర్నూల్‌లో కాల్నాడు ఒకఘోర బస్సు ప్రమాదంలో ఆమె మరణించి ంది.ఈ ప్రమాదం అనూష కుటుంబానికి భారీ విషాదాన్ని తెచ్చింది.ఆమె తల్లిదండ్రులు, బంధువులు ఆమె కోల్పోవడంతో కన్నీరుమున్నీరు తట్టుకోలేక విలపిస్తున్నారు.అనూష యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంవస్త కొండూరుకు చెందినది.ఈఘోర ఘటనతో ఆమె గ్రామంలో కూడా విషాద వాతావరణం ఏర్పడింది.టెన్త్ పరీక్షల కోసం ఫీజు షెడ్యూల్ విడుదల అందరితో హ్యాపీగా గడిపి..ఇంతలో మృత్యువాత పడ్డ అనూష మరో యువతి కూడా ఈ ప్రమాదంలో ప్రాణాలుకోల్పోయింది అనూషతో పాటు,బాపట్ల జిల్లా నివాసి మరో సాఫ్ట్‌వేర్ ఉద్యోగికూడా ఈబస్సు ప్రమాదంలో మరణించి ంది.ఆమె హైదరాబాద్‌లో తన మేనమామ ఇంటికి వచ్చిన తర్వాత తిరిగి బెంగళూరుకు వెళ్తుండగా ఈఘటనలో మృతి చెందింది.బస్సు ప్రమాదం వివరాలు హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్తున్న కావేరి ట్రావెల్స్ బస్సు,30 మందికి పైగా ప్రయాణికులతో,రాత్రి 9 గంటల ప్రాంతంలో బయలుదేరింది.ఈరోజు తెల్లవారుజామున కర్నూల్ షివారులోని చిన్నటేకూరు వద్ద బస్సు వెనుక నుంచి అతి వేగంగా వచ్చిన బైక్ ఢీకొట్టడం వల్ల నియంత్రణ కోల్పోయి ప్రమాదానికి గురైంది.బస్సు దాదాపు 300 మీటర్లు దూకిన తరువాత మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది.ఈ ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లోనే తీవ్రచర్చలకు కారణమైంది. 20మందికి పైగా ప్రయాణికులు మృతిచెందారని తెలిసింది.ముఖ్యంగా ఆయనతల్లికన్నీరుమున్నీరై విలపించారు. ప్రమాదం తర్వాత పోలీసులు, రెవెన్యూ మరియు ఫోరెన్సిక్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టాయి. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అధికారులు ప్రమాదానికి కారణాలను తెలుసుకునేందుకు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి



DOWNLOAD

## ఎలక్ట్రోలైట్స్ వల్ల మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయి?



మనం ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాలు కలిగిన ఆహారాలను రోజూ తీసుకోవాలన్న విషయం అందరికీ తెలిసిందే. పోషకాలు అంటే విటమిన్లు, మినరల్స్ , ప్రోటీన్లు, కొవ్వులు, పిండి పదార్థాలు, యాంటీ ఆక్సిడెంట్లు, ఇతరసమ్మేళనాలు ఈ కోవకు చెందుతాయి. అయితే వీటిల్లో మినరల్స్ నే ఎలక్ట్రోలైట్స్ అనికూడా పిలుస్తారు. ఇవి మన శరీరంలో అనేక జీవక్రియలను సరిగ్గా నిర్వహించేందుకుసహాయంచేస్తాయి. ఎలక్ట్రోలైట్స్ మనకు ఆహారాలు, ద్రవాల ద్వారాలభిస్తాయి. ఇవి మనం విసర్జించే చెమట, మూత్రం ద్వారా బయటకు పోతుంటాయి. కనుక ఎప్పటికప్పుడు మన శరీరంలో ఎలక్ట్రోలైట్స్ సమతుల్యంగా ఉండాలి. అప్పుడే మన శరీరం అన్ని క్రియలను సక్రమంగా నిర్వహిస్తుంది. ఎలక్ట్రోలైట్స్ కీలకపాత్ర ఎలక్ట్రోలైట్స్ మన శరీరంలో అనేక విధులను నిర్వర్తిస్తాయి. ద్రవాలను సమతుల్యంలో ఉంచేందుకు సహాయం చేస్తాయి. శరీరం డీహైడ్రేషన్ బారినపడకుండా రక్షిస్తాయి. దీని వల్ల కణాలకు ఎప్పటికప్పుడు శక్తి లభిస్తుంది. నాడీ మండల వ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. మెదడు యాక్టివ్‌గా ఉంటుంది. కండరాలు సక్రమంగా పనిచేస్తాయి. గుండె సరైనరీతిలో కొట్టుకుంటుంది. ఎలక్ట్రోలైట్స్ వల్ల శరీరంలో పీహెచ్ స్థాయిలు సక్రమంగా ఉంటాయి. అలాగే బీపీనియంత్రణలోఉంటుంది. దీనివల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కణాలకు పోషకాలను అందించేందుకు కూడా ఎలక్ట్రోలైట్స్ సహాయం చేస్తాయి. శరీరంలో ఎప్పటికప్పుడు ఉత్పత్తి అయ్యేవ్యర్థాలను బయటకు పంపించడంలో ఎలక్ట్రోలైట్స్ కీలకపాత్ర పోషిస్తాయి. దీంతో శరీరం అంతర్గతంగాశుభ్రంగా ఉంటుంది. దెబ్బతిన్న కణజాలాలకు మరమ్మత్తులను నిర్వహించడంలోనూ ఎలక్ట్రోలైట్స్ కీలకంగా పనిచేస్తాయి. ఇలా ఎలక్ట్రోలైట్స్ మన శరీరంలో అనేక విధులను నిర్వర్తిస్తాయి. ఎలక్ట్రోలైట్స్ పానీయాలుసోడియం, పొటాషియం, క్లోరైడ్, క్యాల్షియం, మెగ్నిషియం, బైకార్బొనేట్ వంటి మినరల్స్, సమ్మేళనాలను ఎలక్ట్రోలైట్స్‌గా పిలుస్తారు. ఇవి మనకు ఘనాహారాలు, ద్రవాహారాల ద్వారా లభిస్తాయి. సాధారణంగా శారీరక శ్రమ లేదా వ్యాయామం ఎక్కువగా చేసేవారు, క్రీడాకారులకు చెమట అధికంగా వస్తుంటుంది. వారి శరీరం ఎలక్ట్రోలైట్స్ ను త్వరగా కోల్పోతుంది. కనుక వారు నీళ్లతోపాటు ఎలక్ట్రోలైట్స్ ఉండే పానీయాలను ఎక్కువగా తాగుతుంటారు. క్రీడాకారులు వివిధ రకాల రంగుల్లో ఉండే పానీయాలను తాగడం మీరు చూసే ఉంటారు. అవి చక్కెర, ఎలక్ట్రోలైట్స్ నిండి ఉండే పానీయాలు. వాటిని తాగడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభించి మళ్లీ క్రీడల్లో చురుగ్గాపాల్గొంటారు. అలాగే శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్ ను తిరిగి పొందుతుంది. దీని వల్ల నీరసం, అలసట రాకుండా ఉంటాయి. ఇలా ఎలక్ట్రోలైట్స్ పనిచేస్తాయి. ఇంట్లోనూ తయారు చేసుకోవచ్చు అయితే ఎలక్ట్రోలైట్స్ వాటర్‌ను మనం ఇంట్లోనూ తయారు చేసుకోవచ్చు. అందుకు గాను 250 ఎంఎల్ మోతాదులో నీటిని తీసుకోవాల్సి ఉంటుంది. అందులో పావు టీస్పూన్ఉప్పు, పావు కప్పునిమ్మరసం, ఒకటిన్నర కప్పుల కొబ్బరి నీళ్లు, 2 కప్పుల చల్లని నీరు కలపాలి. అన్నింటినీ బాగా కలిపి అనంతరం ఆ నీళ్లను థర్మల్ ప్రూఫ్ బాటిల్‌లో పోసి నిల్వ చేసుకోవాలి. దీంతో బయటకు వెళ్లినప్పుడు ఆ బాటిల్‌నువెంట తీసుకెళ్లాలి. మీకు బాగా దాహంగాఉన్నా లేదాశారీరక శ్రమ లేదా వ్యాయామం చేసినా ఆ నీళ్లను తాగవచ్చు. దీంతో శరీరానికి ఎప్పుడూ ఎలక్ట్రోలైట్స్ ను అందించేందుకు వీలుంటుంది. అలాగే తరచూ డీహైడ్రేషన్ బారిన పడేవారు కూడా ఈ నీళ్లను తయారు చేసుకుని ఎప్పుడంటే అప్పుడు తాగవచ్చు. ఈ విధంగా ఎలక్ట్రోలైట్స్ ను మనం సులభంగా పొందవచ్చు. అయితే ఇలాతయారు చేయడంవీలు కానప్పుడు తక్షణమే శక్తిని, ఎలక్ట్రోలైట్స్ ను పొందాలంటే ఏదైనాపండ్ల రసం సేవించవచ్చు. లేదా కొబ్బరినీళ్లను తాగవచ్చు. దీంతో శరీరానికి తక్షణమే శక్తి, ఎలక్ట్రోలైట్స్ లభిస్తాయి. దీని వల్ల ఉత్సాహంగా ఉంటారు. డీహైడ్రేషన్ బారిన పడకుండా సురక్షితంగా ఉండవచ్చు.

## కూతుర్ని భయపెట్టాలని అనుకున్న తండ్రి చేతిలో హతమైన బాలిక

ఉత్తరప్రదేశ్‌లోని సీతాపూర్ జిల్లాలో చోటుచేసుకున్న ఓఘటన హృదయ విదారకంగామారింది. మిస్రిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జగన్నాథ్‌పూర్ గ్రామానికి చెందిన శ్రవణ్ కుమార్ అనే వ్యక్తి తన 11ఏళ్ల కూతురిని భయపెట్టాలనే ఉద్దేశంతో బావిలో వేలాడదీశాడు. కానీ, ఆ ప్రయత్నం దురదృష్టవశాత్తు ప్రాణాంతకమైంది. తండ్రి చేతి పట్టుతప్పడంతో చిన్నారి బావిలో పడిపోయి మృతి చెందింది. ఈ ఘటన అక్టోబర్ 21వ తేదీ రాత్రి చోటుచేసుకుంది. తాగుబోతు తండ్రి మద్యం మత్తులో ఇంటికి వచ్చి కూతురు లక్ష్మిని భోజనం పెట్టమని అడిగాడు. అప్పటికి వంట పూర్తికాలేదని చెప్పడంతోకోపంతోఊగిపోయాడు. క్షణికావేశంలో తాడుతో కట్టి బావివద్దకు తీసుకెళ్లి భయపెట్టాలనే ఉద్దేశంతో వేలాడదీశాడు. కానీ ఆ క్షణంలోనే అతని చేయి జారి, చిన్నారి కింద పడిపోయింది. తండ్రి ఆమెను రక్షించేందుకు బావిలోకి దూకినా అప్పటికేఆలస్యమైంది. మద్యానికి బానిసైన తండ్రి జీవితం మిస్రిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఓ అరవింద్ సింగ్ ప్రకారం, శ్రవణ్ కుమార్ గత కొన్ని సంవత్సరాలుగా మద్యానికి బానిసగా మారాడు. అతని భార్య ఆరుసంవత్సరాల క్రితం మరణించడంతో మానసికంగా కృంగిపోయి మద్యం మత్తులో తరచూ ఇంట్లో గొడవలు సృష్టించేవాడు.

## కాంతార సినిమాపై ప్రశంసల జల్లులు




**టాలీవుడ్, అక్టోబర్24:** కన్నడ సినిమా కాంతార చాప్టర్ 1 దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరిస్తోంది. చిన్నగా రిలీజ్ అయిన ఈ సినిమా, బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధిస్తూ మల్టిపుల్ స్టేట్‌ల్లో చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఈ సినిమా చూసిన అల్లు అర్జున్, తన సోషల్ మీడియాలో అభిప్రాయం వ్యక్తం చేశారు. నిన్న రాత్రి కాంతారను చూశాను. సినిమా మొత్తం చూస్తున్నప్పుడు నిజంగా ఒక ట్రాన్స్‌లోకి వెళ్ళినట్లే అనిపించింది. రచయిత, దర్శకుడు, ప్రధాన నటుడు రిషబ్ శెట్టి ప్రతి అంశంలో అద్భుతంగా రాణించారు. ప్రతి సన్నివేశం, పాత్ర, మూడ్, యాక్షన్, ఎమోషన్ అన్నీ ప్రేక్షకులను ఏకకాలంలో ఆకర్షించాయి'అని అల్లు అర్జున్ పేర్కొన్నారు. అలాగే, నటీనటుల పనితీరుపై ఆయన అభినందనలు తెలిపారు. రుక్మిణి, జయరామ్, గుల్షన్ దేవయ్య సహా ఇతర నటీనటులు తమ పాత్రల్లో సహజతను సొంతం చేసుకున్నారని అన్నారు. అజనీష్ బి సంగీతం, అరవింద్ ఎస్. కశ్యప్ సినిమాటోగ్రఫీ, ధరణి గంగే ఆర్ట్ డైరెక్షన్, అర్జున్ రాజ్ స్టంట్స్ ఈ సినిమా విజయం కోసం ప్రధాన కారణాలుగా ఉన్నాయని ఆయన తెలిపారు. నిర్మాతలుగా ఉన్న విజయ్ కిరగందూర్ మరియు హోంబలే ఫిల్మ్స్ టీమ్‌కు అల్లు అర్జున్ పెద్ద అభినందనలు తెలిపారు. చివరగా, "కాంతార అనుభవాన్ని మాటల్లో చెప్పలేం. ఇది ప్రతి ఫ్రేమ్‌లోని ఎమోషన్, యాక్షన్, సంగీతం, నాటకీయతలతో ప్రేక్షకులను పూర్తిగా మైండ్‌బ్లో చేసిన సినిమా" అని అన్నారు.

## బైసన్ సినిమా రివ్యూ




**టాలీవుడ్, అక్టోబర్24:** కథా నేపథ్యం ధృవ్ విక్రమ్ హీరోగా బైసన్" సినిమా, కబడ్డీ క్రీడను నేపథ్యంగా తీసుకుని రూపొందించబడింది. తమిళనాడు గ్రామీణ జీవితాన్ని, వర్గ విభేదాలను, ప్రతీకారాలను కథలో అద్భుతంగా చేర్చారు. వనతి కిట్టయ్య (ధృవ్ విక్రమ్) చిన్నప్పటి నుండి కబడ్డీ ప్రేమతో ఉండడం, తండ్రి వేలుసామి (పశుపతి) రోడ్డులో ఎదురైన సమస్యలు, కోచ్ మదన్‌కుమార్ సాయంతో టీమ్‌లో చేరి జాతీయ స్థాయికి ఎదగడం వంటి పరిణామాలే కథ ప్రధాన భాగం. కథ విశ్లేషణసినిమా స్టోరీని ప్రస్తుత ఫ్లాష్‌బ్యాక్ ప్యారలల్‌లో చూపించడం, ప్రతి పాత్రకు సహజత్వం ఇవ్వడం, వర్గ, మత విభేదాలను ప్రాధాన్యతతో చేర్చడం వంటి అంశాలు దర్శకుడు మారి సెల్వరాజ్ విజయం సాధించినవే. కానీ కొన్ని సన్నివేశాలు, ముఖ్యంగా యాక్షన్, కొద్దిగా పునరావృతం అనిపించేలా ఉన్నాయి. కథను వేగంగా మలిచి, కొన్ని చోట్ల సినిమాటిక్ లిబర్టీ తీసుకుంటే ప్రేక్షకుల ఇన్‌వాల్వ్‌మెంట్ ఇంకా పెరుగుతుందనే భావన ఉంటుంది. నటీనటుల పనితీరు ధృవ్ విక్రమ్ పాత్రలో గట్టి కష్టపడి, గ్రామీణుల మధ్య ఆహార్యంతో, శారీరక ప్రాక్టీస్‌తో పాత్రలో మేళవించాడని స్పష్టంగా తెలుస్తుంది. పశుపతి, మదన్‌కుమార్, లాల్, అమీర్, రజిషా విజయన్ వంటి నటీనటులు తమ పాత్రలకు సహజతను తీసుకొచ్చారు. అనుపమ పరమేశ్వరన్ డైలాగులు తక్కువగా ఉన్నా కళ్లతో కథను కొనసాగించింది. సాంకేతిక అంశాలు ఎళిల్ అరసు ఫోటోగ్రఫీ ప్రతి ఫ్రేమ్‌లో సహజత్వం, నేపథ్య సంగీతం కథ మూడ్‌ను సెట్ చేయడం, ఆర్ట్ డిపార్ట్‌మెంట్, కాస్ట్యూమ్ డిపార్ట్‌మెంట్ పనితీరు సహజంగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ముగింపు విశ్లేషణ బైసన్" నిజజీవిత కథ ఆధారంగా, రియలిస్టిక్‌గా రూపొందిన స్పోర్ట్స్ డ్రామా. కథా లోపాలు లేకుండా, మరింత సినిమాటిక్ లిబర్టీ, కమర్షియల్ వాల్యూస్ చేర్చితే తెలుగు ప్రేక్షకులలో మరింత ఆకర్షణ పొందగలిగేది.

## తన పెళ్లికి రావాలంటూ రేవంత్ రెడ్డిని కోరిన నారా రోహిత్

**టాలీవుడ్, అక్టోబర్24:** టాలీవుడ్ నటుడు నారా రోహిత్ జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభం కానుంది. ఆయన నటి శిరీష లేళ్లతో అక్టోబర్ 30న వివాహ బంధంలోకి అడుగుపెడుతున్నారు. ఈ వేడుక హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా నాలుగు రోజుల పాటు జరగనుంది. పెళ్లి ఏర్పాట్లతో బిజీగా ఉన్న రోహిత్ ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వివాహానికి ఆహ్వానించారు. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నారా కుటుంబం పెళ్లి వేడుకలను సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. అక్టోబర్ 25న హల్దీ, 26న వధూవరుల కార్యక్రమం, 28న మెహందీ వేడుకలు జరుగుతాయి. అక్టోబర్ 30న రాత్రి 10:35 గంటలకు శుభముహూర్తంలో నారా రోహిత్, శిరీషల వివాహం జరగనుంది. ఈ వేడుకకు సినీ, రాజకీయ రంగాల ప్రముఖులు హాజరు కానున్నారు. సినిమా సెట్స్‌లో మొదలైన ప్రేమ కథ ప్రతినిధి-2 సినిమా షూటింగ్ సమయంలో రోహిత్, శిరీష మధ్య స్నేహం చిగురించి ప్రేమగా మారింది. ఇరువురి కుటుంబాల అంగీకారంతో గత ఏడాది అక్టోబర్ 13న హైదరాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో నిశ్చితార్థం జరిగింది. ఆ



వేడుకకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అయితే, కొద్ది కాలానికే రోహిత్ తండ్రి రామ్మూర్తి నాయుడు మరణించడంతో పెళ్లి వాయిదా పడింది. ఇప్పుడు మళ్లీ పెళ్లి తేదీ ఖరారవడంతో నారా కుటుంబంలో ఆనంద వాతావరణం నెలకొంది. ప్రస్తుతం రోహిత్ రాజకీయ, సినీ ప్రముఖులను కలుసుకుంటూ వివాహానికి ఆహ్వానిస్తున్నారు.

## ప్రాణాపాయం నుంచి త్రుటిలో తప్పించుకున్నా



**న్యూఢిల్లీ, అక్టోబర్ 24:** టీమిండియా యువ స్టార్ మరియు ఆసియా కప్ హీరో తిలక్ వర్మ తన కెరీర్‌కు సంబంధించి ఒక భయానక నిజాన్ని బయటపెట్టాడు. 2022లో అతను రాబ్డోమయోలిసిస్ అనే అరుదైన వ్యాధితో బాధపడ్డాడు. ఈ వ్యాధి కండరాలను వేగంగా ధ్వంసం చేస్తుంది, కాబట్టి కేవలం క్రీడాకారుడి కెరీర్ మాత్రమే కాదు, ప్రాణాలకు కూడా ముప్పు ఉండేది. గౌరవ్ కపూర్‌తో బ్రేక్‌ఫాస్ట్ విత్ ఛాంపియన్స్ కార్యక్రమంలో తిలక్ వర్మ తన అనుభవాన్ని పంచుకున్నాడు. ప్రపంచంలోనే అత్యుత్తమ ఫీల్డర్‌గా ఉండాలని, పూర్తి ఫిట్‌నెస్ కోసం, విశ్రాంతి లేకుండా కఠినంగా శ్రమించాను. దీని వల్ల కండరాలు తీవ్ర ఒత్తిడికి లోనయ్యాయి, అని అతను వివరించాడు. మ్యాచ్ సమయంలో వచ్చే ప్రమాదంబంగ్లాదేశ్‌లో ఏ సిరీస్‌లో సెంచరీ కోసం ప్రయత్నిస్తున్నప్పుడే తిలక్ కండరాలు పూర్తిగా బిగుసుకుపోయాయి. నా వేళ్లు కదలలేవు, చేతికి ఉన్న గ్లౌవ్స్ కూడా తీయలేకపోయాను. మైదానం నుంచి నేరుగా ఆసుపత్రికి తరలించారు, అని భయంకర క్షణాలను వర్ణించాడు. ఆసుపత్రిలో చేర్చడంలో కొద్ది సమయమే ఆలస్యం అయినా ప్రాణాలకు ముప్పు ఉందని వైద్యులు హెచ్చరించారు. ఐవీ కోసం పెట్టిన సూది కూడా విరిగిపోయింది. పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుంది, అని తిలక్ వివరించాడు. మద్దతు మరియు కోలికావడం ఈ కష్ట సమయంలో ముంబై ఇండియన్స్ సహ యజమాని ఆకాశ్ అంబానీ, బీసీసీఐ వెంటనే స్పందించి తిలక్‌కు మద్దతు ఇచ్చారు. వారి సహకారంతోనే తిలక్ తిరిగి ఆరోగ్యంగా క్రీడాకారుడిగా మళ్లీ రాణించాడు. ఆ అనారోగ్యం కారణంగా కొన్ని నెలల ఆటకు దూరమైన తిలక్, 2023 ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తన తొలి మ్యాచ్‌లో 46 బంతుల్లో 84 పరుగులు చేసి శక్తివంతమైన రీకంబ్యాక్ చూపించాడు. గత నెలలో దుబాయ్ ఆసియా కప్ ఫైనల్‌లో కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో జరగనున్న టీ20 సిరీస్ కోసం ఇప్పటికే బయలుదేరిన విషయం తెలుస్తోంది.

## కోహ్లీ రిటైర్మెంట్‌పై గవాస్కర్ ఏమన్నారంటే



**విజయవాడ, అక్టోబర్23:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై సోషల్ మీడియాలో రిటైర్మెంట్ ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో భారత క్రికెట్ లెజెండ్ సునీల్ గవాస్కర్ స్పందించాడు. రెండు వరుస వన్డేల్లో డకౌట్ అయినప్పటికీ, ఒక గొప్ప ఆటగాడి కెరీర్ ముగిసిందని చెప్పడం తగదు, ఇంకా కోహ్లీకి చాలా క్రికెట్ ఆడే అవకాశం ఉందని గవాస్కర్ స్పష్టంచేశారు. ఆస్ట్రేలియాతో అడిలైడ్‌లో జరిగిన రెండో వన్డేలో విరాట్ కోహ్లీ సున్నా పరుగుల వద్ద ఔటయ్యాడు. తనకు ఇష్టమైన మైదానంలో డకౌట్ కావడంతో కోహ్లీ నిరాశతో పెవిలియన్‌కి చేరాడు. అయితే, ఈ సందర్భంగా స్టేడియం ప్రేక్షకులు లేచి నిలబడి స్టాండింగ్ ఓవియేషన్ ఇచ్చి అభినందించారు. కోహ్లీ గ్లోవ్స్ నుతీసి మైదానాన్ని వీడుతూ అభిమానులకు అభివాదం చేయడం, సోషల్ మీడియాలో అతని వీడ్కోలుగా తప్పుగా అర్థం చేసుకోవడం ప్రారంభమయ్యింది. గవాస్కర్ అభిప్రాయం కోహ్లీ ఇంకా చాలా ఆట మిగిలి ఉంది. సునీల్ గవాస్కర్, వన్డేల్లో 52 సెంచరీలు, 14,000 పైగా పరుగులు, టెస్టుల్లో 32 శతకాలు సాధించిన ఆటగాడినిరెండు డకౌట్లతో నిష్ప్రభం చేయలేం. అడిలైడ్‌లో రికార్డు ఉన్న మైదానంలో డకౌట్ కావడం సహజమే, కానీ ఇది అతని కెరీర్ ముగింపు కాదు అన్నారు. కోహ్లీ మైదానం వీడుతున్నప్పుడు భారత అభిమానులు మాత్రమే కాకుండా, ఆస్ట్రేలియా ప్రేక్షకులు కూడా లేచి నిలబడి అభినందించడం అతని గొప్పతనానికి గుర్తుగా ఉందని పేర్కొన్నారు. గవాస్కర్ ఇంకా, కోహ్లీ ఓటమిని సులభంగా అంగీకరించడు. సిడ్నీలో వచ్చే మ్యాచ్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడవచ్చు. దక్షిణాఫ్రికా సిరీస్ మరియు 2027 వన్డే ప్రపంచకప్‌లో రోహిత్ శర్మతో కలిసి కోహ్లీ కొనసాగుతారని నేను విశ్వసిస్తున్నా" అని అభిప్రాయపడ్డారు. ఆస్ట్రేలియాతో రెండో వన్డేలో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సున్నా రన్లతో పెవిలియన్ చేరాడు. అడిలైడ్ వేదికలో జరిగిన మ్యాచ్‌లో కోహ్లీ వన్‌డౌన్‌గా క్రీజ్‌పైకి వచ్చి కేవలం నాలుగు బంతులు ఎదుర్కొని డకౌట్ అయ్యాడు. ఇదే సిరీస్‌లో వరుసగా రెండోసారి కోహ్లీ పరిగణనీయమైన స్కోరు లేకుండా వెనుదిరిగిన విషయం ప్రత్యేకంగా గమనార్హం. ఆసీస్ బౌలర్ జేవియర్ బార్ట్‌లెట్ వేసిన బంతి ఎల్బీడబ్ల్యూ అవుతూ కోహ్లీ ఔటవడం జరిగింది. ఈ సందర్భంలో రివ్యూ పిలవకుండా కోహ్లీ మైదానాన్ని వీడాడు. అలాగే, అదే ఓవర్‌లో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా వికెట్ కోల్పోయాడు. టీమిండియాకు ఆరంభంలోనే రెండు కీలక వికెట్లు కోల్పోవడం పెద్ద షాక్‌గా మారింది.

## మూడో వన్డేకి ఆస్ట్రేలియా జట్టు మార్పులు




**ఆస్ట్రేలియా, అక్టోబర్24:** ఆస్ట్రేలియా జట్టు ఇండియాతో మూడో వన్డేకు సన్నద్ధమవుతోంది. ఆదివారం సిడ్నీలో జరగబోయే ఈ మ్యాచ్ కోసం ఆస్ట్రేలియా జట్టు కొన్ని కీలక మార్పులు చేసింది. న్యూ సౌత్ వేల్స్ ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్‌ను జట్టులోకి ఎంపిక చేశారు. ఇటీవల ఇండియా "ఏ"తో జరిగిన సిరీస్‌లో అతను మెరుపులు చూపడంతో ఈ అవకాశం దక్కింది. మరోవైపు, టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ మళ్లీ జట్టులోకి వచ్చాడు. అతడితో పాటు ఫాస్ట్ బౌలర్ బెన్ డ్వార్షియస్, యువ బౌలర్ మహేల్ బియర్డ్‌మ్యాన్ కూడా టీ20 బృందంలో చోటు సంపాదించారు. క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటన ప్రకారం, వన్డే జట్టులో ఉన్న మార్నస్ లబుషేన్‌ను షెఫీల్డ్ షీల్డ్ టోర్నీ కోసం రిలీవ్ చేశారు. ఇక సీనియర్ పేసర్లు జోష్ హేజిల్‌వుడ్, సీన్ అబ్బాట్ మొదటి రెండు టీ20లు మాత్రమే ఆడనున్నారు. ఇక స్పిన్నర్ మాథ్యూ కుహనేమాన్ మళ్లీ మూడో వన్డేకు తిరిగి వచ్చాడు. అదనపు వికెట్‌కీపర్‌గా జోష్ ఫిలిప్పు జట్టులో చేర్చారు. దేశవాళీ లీగ్‌ల్లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న 20 ఏళ్ల బౌలర్ బియర్డ్‌మ్యాన్ టీ20ల్లో తన ప్రతిభ చూపించేందుకు సిద్ధమవుతున్నాడు. మరోవైపు ఎడ్వర్డ్స్ వన్డే సిరీస్‌లో తన బలాన్ని చాటుకోవడానికి ఆతృతగా ఎదురుచూస్తున్నాడు.


## శబ్దం - హారర్ థ్రిల్లర్ స్పెషల్




**టాలీవుడ్, అక్టోబర్24:** ఓటీటీలో హారర్ థ్రిల్లర్ మూవీ కోసం ఆసక్తి ఉన్నవారికి శబ్దం సినిమానే సరైన ఎంపిక. ఈ మూవీ స్క్రీన్ ప్లే చాలా గ్రిప్పింగ్‌గా ఉంది. కథా కథనం ఆసక్తికరంగా, ఉత్కంఠ సన్నివేశాలు ప్రేక్షకులను మళ్లీ మళ్లీ అద్దుకుంటాయి. సినిమాకు ప్రత్యేకత ఏమిటంటే, ఇంతకు ముందే ఏ సినిమాలోనూ చూపించని కొత్త పాయింట్‌తో భయాన్ని అందిస్తుంది. తాజాగా థియేటర్లలో విడుదలైన ఈ మూవీ ప్రేక్షకులకు మంచి థ్రిల్ ఇచ్చి, తమిళం తో పాటు తెలుగులోనూ మంచి ఫీడ్బ్యాక్ పొందింది. ముఖ్యంగా కాన్సెప్ట్ ఫ్రెష్‌గా ఉందని క్రిటిక్స్ ప్రశంసించారు. కథ-మున్నార్ మెడికల్ కాలేజీలో అద్భుతమైన మిస్టరీ కథ మున్నార్‌లోని ఒక మెడికల్ కాలేజీ చుట్టూ తిరుగుతుంది. కాలేజీలో వరుసగా మృతులు సంభవిస్తుండటంతో, మృతదేహాలపై విచిత్రమైన మార్కులు కనబడతాయి. కాలేజీని పరిశీలించేందుకు రూబాన్ అనే ప్రొఫెషనల్ ఘోస్ట్ హంటర్ను పిలుస్తారు. అతను సైంటిఫిక్ టూల్స్ ద్వారా ఆత్మలను ట్రాక్ చేస్తాడు. తన పరిశీలనలో 20 ఏళ్ల క్రితం మ్యూజిక్ టీచర్ అనుమానాస్పదంగా చనిపోగా, కాలేజీ స్టాఫ్ ఆమెను అన్యాయంగా చంపారని రూబాన్ తెలుసుకుంటాడు. చివరికి, కాలేజీ స్టూడెంట్స్ వరుస మరణాల వెనుక ఈ పాత రహస్యం ఉందని అతను గుర్తిస్తాడు. ముఖ్య పాత్రలు మరియు ప్లాట్ విశేషాలు ఈ హారర్ థ్రిల్లర్లో ఆది పినిశెట్టి హీరోగా నటించారు. సీనియర్ హీరోయిన్లు సిమ్రాన్, లైలా ప్రధాన పాత్రల్లో కనిపిస్తారు. ఇతర నటులు రెడిన్ కింగ్ స్లే, ఎంఎస్ భాస్కర్, రాజీవ్ మేనన్, వివేక్ ప్రసన్న, టీఎస్ఆర్ శ్రీనివాసన్ ఫార్మెన్స్ అదుర్స్. సినిమా చివర, రూబాన్ మ్యూజిక్ టీచర్ ఆత్మను ఎలా అడ్డుకున్నాడో, స్టూడెంట్స్ మరణాలను ఎలా ఆపాడో తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందే. అమెజాన్ ప్రైమ్ వీడియోలో తమిళం, తెలుగు రెండింట్లోనూ అందుబాటులో ఉంది.

## ఎన్నికల రికార్డులను బ్రేక్ చేస్తాం: ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, అక్టోబర్24:** బిహార్ సీఎం నీతీశ్‌కుమార్ నాయకత్వంలో ఎన్‌డీఏ కూటమి రాష్ట్రంలోని అన్ని ఎన్నికల రికార్డ్‌ను బ్రేక్ చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అదే సమయంలో ప్రతిపక్ష ఇండియా కూటమిని బెయిల్ పై బయటకు వచ్చిన వ్యక్తులు నాయకత్వం వహిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతుల్లో పట్టుకొని తిరుగుతున్న నేతలే దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. వేల కోట్ల స్కామ్‌లు చేసి బెయిల్‌పై బయట తిరుగుతున్న ఆర్‌జేడీ, కాంగ్రెస్ నేతలు కూడా భారతరత్న కర్పూరీ ఠాకూర్‌లాంటి మహనీయుడి బిరుదును పొందాలని తాపత్రయ పడుతున్నారని మోదీ విమర్శించారు. శుక్రవారం బిహార్‌లోని సమస్తీపూర్‌లోని జరిగిన ఎన్‌డీఏ కూటమి ప్రచారర్యాలీలో ప్రధానిమోదీ ఈవ్యాఖ్యలు చేశారు. ఆర్‌జేడీ పార్టీ లాంతరు గుర్తుపై మోదీ సెటైర్స్ ఈ సందర్భంగా బహిరంగ సభకు హాజరైన ప్రజలను వారివారి ఫోన్లలోని టార్చ్ లైట్లను ఆన్ చేయమని ప్రధానమంత్రి కోరారు. దీంతో అందరూ ఫోన్లలోని టార్చ్ లైట్లను ఆన్ చేసి చూపించారు. ప్రజలందరి చేతుల్లోకి ఆధునిక గాడ్జెట్లు వచ్చినందున, ఇక లాంతర్లు అక్కర్లేదని మోదీ వ్యాఖ్యానించారు. తద్వారా ఆర్‌జేడీ పార్టీ లాంతరు గుర్తుపై సెటైర్స్ వేశారు. 2005 అక్టోబరులో జంగిల్ రాజ్ నుంచి బిహార్‌కు విముక్తి లభించింది. నీతీశ్ కుమార్ సారథ్యంలో రాష్ట్రంలో ఎన్‌డీఏ సర్కారు ఏర్పాటైంది. ఆ సమయానికి కేంద్రంలో కాంగ్రెస్-ఆర్‌జేడీ కూటమి పాలన



ఉండేది. కాంగ్రెస్‌ను ఆర్‌జేడీ బ్లాక్ మెయిల్: మోదీ నీతీశ్ కుమార్‌కు అనుకూలంగా ఓట్లు వేశారనే అక్కసుతో, నాటి కేంద్ర సర్కారులో ఉన్న ఆర్‌జేడీ పార్టీ బిహారీలపై ప్రతీకారాన్ని తీర్చుకుంది. బిహార్‌లోని నీతీశ్ కుమార్ సర్కారుకు ఏదైనా సాయం చేస్తే, కేంద్ర సర్కారుకు మద్దతును ఉపసంహరించుకుంటాం అని చెబుతూ కాంగ్రెస్‌ను కూడా ఆర్‌జేడీ బ్లాక్ మెయిల్ చేసింద్ధి అని ప్రధాని మోదీ మండిపడ్డారు. మేం గత 11 ఏళ్లలో బిహార్‌కు ఆర్థిక సహాయాన్ని, బడ్జెట్ కేటాయింపులను మూడు రెట్లు పెంచాం. ప్రస్తుతం రాష్ట్రంలో పండే మఖానా విదేశాలకు ఎగుమతి అవుతోంది. బిహార్‌కు భారీ పెట్టుబడులు వస్తున్నాయి.

## పవర్‌గ్రిడ్ లో ఉద్యోగాలకు నోటిఫికేషన్

దేశంలోని ప్రముఖ ప్రభుత్వ సంస్థ పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ నుంచి కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ విడుదలైంది. లా విభాగంలో ఆఫీసర్‌ట్రైనీపోస్టులకుఅర్హతఉన్నఅభ్యర్థులుదరఖాస్తుచేసుకోవచ్చు. ముఖ్యమైన వివరాలు:పోస్టులు:-మొత్తం7 అర్హత: డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చు. వయో పరిమితి:గరిష వయసు 28 సంవత్సరాలు. రిజర్వేషన్ కేటగిరీలకు వయోపరిమితిలో సడలింపు ఉంది. దరఖాస్తు ఫీజు:రూ. 500దరఖాస్తు తేదీలు:నవంబర్ 14 నుండి డిసెంబర్ 5 వరకు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవచ్చు. ఎంపిక ప్రక్రియ:అభ్యర్థులను2026 స్కోరు, డాక్యుమెంట్ వెరిఫికేషన్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ మరియు మెడికల్ టెస్ట్ ద్వారా ఎంపిక చేస్తారు. ముఖ్య సూచన:అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే ముందు అధికారిక వెబ్‌సైట్‌లోనినోటిఫికేషన్‌నుజాగ్రత్తగా చదవాలి. అర్హత, వయసు, అవసరమైన డాక్యుమెంట్ల వివరాలు అందులో స్పష్టంగా ఇవ్వబడ్డాయి.

## నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్

**న్యూఢిల్లీ, అక్టోబర్24:** దేశీయ స్టాక్ మార్కెట్లలో ఆరు రోజులుగా కొనసాగుతున్న లాభాల జోరుకు శుక్రవారం బ్రేక్ పడింది. అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఒప్పందంపై కొత్తగా సమీక్ష జరగవచ్చన్న వార్తల నేపథ్యంలో అంతర్జాతీయంగా సెంటిమెంట్ బలహీనపడింది. దీంతో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో సూచీలు నష్టాలతో ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 344.52 పాయింట్లు నష్టపోయి 84,211.88 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 96.25 పాయింట్లు క్షీణించి 25,795.15 వద్ద ముగిసింది. రాబోయే 12 సెషన్లలో ఒడిదుడుకులు సెషన్ ఆద్యంతం నిఫ్టీ బలహీనంగానే కదలాడింది. ట్రేడర్లు లాభాలను బుక్ చేసుకోవడంతో కీలకమైన 25,850 మద్దతు స్థాయిని కోల్పోయి, 25,700 స్థాయికి పడిపోయింది" అని మార్కెట్ నిపుణులు విశ్లేషించారు. "రాబోయే 12 సెషన్లలో ఒడిదుడుకులు కొనసాగినా, ఆ తర్వాత మళ్లీ ర్యాలీ కనిపించే అవకాశం ఉంది. నిఫ్టీకి 25,850 వద్ద నిరోధం ఉంది. దాన్ని దాటితే 26,000 26,200 స్థాయిలకు చేరవచ్చు" అని వారు అంచనా వేశారు. సెన్సెక్స్ సూచీలో హిందుస్థాన్ యూనిలీవర్ (బీగిలి), అల్ట్రాటెక్ సిమెంట్, టైటాన్ కంపెనీల షేర్లు ప్రధానంగా నష్టపోయి మార్కెట్లపై ఒత్తిడి పెంచాయి. అమెరికాచైనా వాణిజ్య ఉద్రిక్తతలు రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ మెటల్ సూచీ 1.03 శాతం, నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్ సూచీ 0.2 శాతం మేర లాభపడ్డాయి.